మహిళ లకు షీ టీమ్స్ భరోసా కల్పించాలి

సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ డాక్టర్ అనురాధ

సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబర్ 12 : పిల్లలు, మహిళల రక్షణకు మేమున్నామని భరోసా కల్పించాలని సీపీ అన్నారు. షీ టీమ్, భరోసా స్నేహిత సిబ్బంది నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలపై సీపీ డాక్టర్ అనురాధ గురువారం కమిషనర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సం దర్భంగా సీపీ మాట్లాడుతూ షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వ హించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీ టీమ్ సిబ్బంది మీ సాయం కోరి వచ్చే మహిళలు, పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. ముఖ్యంగా దేవాలయాలు, కోమటిచెరువు, పాండవుల చెరువు, ఆక్సిజన్ పార్క్, రాజీవ్ పార్క్, అర్బన్ పార్క్, బస్టాండ్ల వద్ద, స్కూళ్లు,కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. సమావేశంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వే ల్, హుస్నాబాద్ మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది పాల్గొ న్నారు.

ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలపై చర్చించాలి

ఎమ్మెల్యే హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

గజ్వేల్, డిసెంబర్ 12 : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీ లను అమలు చేసేలా అసెంబ్లీలో చర్చించాలి. మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుకు దళిత బహు జన ఫ్రంట్ ఆధ్వర్యంలో జాతీయ కార్యదర్శి శంకర్, సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా డీబీ ఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మా ట్లాడుతూ అధికారంలోకి రాగానే ఎన్నికల హామీలను కాంగ్రెస్ విస్మరించిందని, ము ఖ్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకం స్థానంలో అంబేద్కర్ అభయహస్తం పేరుతో ప్రతి కుటుంబానికి రూ.12 లక్షల ఆర్థికసాయం అందజేస్తామని ఇచ్చిన హామీ నేటికి కార్యరూపం దాల్చలేద ని విన్నవించారు.

ఆయిల్‌పామ్ సాగు లాభదాయకం

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్న ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్

గజ్వేల్, డిసెంబర్ 12 : రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని ఆయిల్‌ఫెడ్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్, ఏడీఏ బాబునాయక్ అన్నారు. మండల పరి ధిలోని అహ్మదీపూర్‌లో ఉద్యాన, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆయిల్‌పామ్ పంటసా గుపై అవగాహన సదస్సును నిర్వహించగా, సాగు విశిష్టత ప్రాముఖ్యత యాజమాన్య పద్ధతులు, ఉద్యానశాఖ ద్వారా అందించే రా యితీ వివరాలను రైతులకు వివరించారు. అయిల్‌పామ్ సాగు లాభదాయకమని పం టపై ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయాధికారు లను సంప్రదించాలన్నారు. ఏవో నాగరాజు, ఏఈవో అనూష, రైతులు పా ల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

వైద్యాధికారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో పల్వన్‌కుమార్

గజ్వేల్, డిసెంబర్ 12: విధుల్లో నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎంహెచ్‌వో పల్వన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం గజ్వేల్‌లోని డిప్యూటీ డీఎంహె చ్‌వో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రతి ఒక్కరూ సమయపాలన పాటించాల న్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో బి.శ్రీనివాస్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

వధూవరులకు ఆశీర్వాదం..

నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీశ్ కుమార్

కోహెడ, డిసెంబర్ 12 : మండలంలోని పరివేద గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్య కర్త పొన్నం అంజయ్య కుమారుడు రాజేం ద్ర ప్రసాద్-ప్రియాంక దంపతుల రిసెప్షన్ కార్యక్రమానికి మాజీ ఎమ్మల్యే వొడితెల సతీశ్ కుమార్ హాజరై నూతన వధూవరు లను ఆశీర్వదించారు. చెంచల్‌చెర్వుపల్లిలో దండెబోయిన సంతోశ్ కుమార్-మహేశ్వరి రిసెప్షన్‌కు హాజరై వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నా యకులు మండలాధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి, నాయకులు భీంరెడ్డి రాజిరెడ్డి , మం ద సురేశ్, అన్నవేని కనుకయ్య, భిక్షపతి, కొం రెల్లి తదితరులు ఉన్నారు.

ఆరోగ్యం విషమించి రైతు మృతి

జగదేవపూర్, డిసెంబర్ 12 : లారీ ఢీకొ నడంతో రైతు మృతి చెందిన సంఘటన గురు వారం జగదేవపూర్‌లో చోటుచేసుకుంది. ఎస్సై చంద్రమోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్క పల్లి మండలం గందమాల మధిర గ్రామం భీమరిగూడెంకు చెందిన పిట్టల వెంకటయ్య (48) రైతు బుధవారం వ్యవసాయ పొలా నికి సంబంధించిన మందుల కోసం ఆర్టీసీ బస్సులో వచ్చి మందులు తీసుకున్న అనం తరం జగదేవపూర్ గాంధీ చౌరస్తాలో రోడ్డు దాటుతుండగా, భువనగిరి నుంచి ప్రజ్ఞాపూర్ వెళ్తున్న గ్రానైట్ లారీ వెంకటయ్యను ఢీకొ న్నది. వెంటనే స్థానికులు 108లో గజ్వేల్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం హైదరాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. గురువారం కుటుంబీకులు ఇచ్చి న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచార స్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు

మిరుదొడ్డి, డిసెంబర్ 12 : వేగంగా రెండు బైక్‌లు ఎదురెదురుగా వచ్చి ఢీ కొని తీవ్ర గాయాలై చికిత్స పొందుతూ యువ కుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన మిరుదొడ్డి టౌన్‌లో చోటు చేసు కుంది. బంధువులు గ్రామస్తులు తెలిపిన వివ రాల ప్రకారం.. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన కుమ్మరి రాజు (28) వ్యవసాయ పనులు చేసుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఇదే క్రమంలో విత్త నాలు తీసుక వస్తానని ఈనెల 9న గజ్వేల్‌కు బైక్‌పై వెళ్లుతున్నాడు. చెప్యాల గ్రామానికి చెందిన యాదగిరి మిరుదొడ్డి వైపు బైక్‌పై వస్తున్నాడు. రెండు బైక్‌లు వేగంగా వస్తూ లింగుపల్లి గ్రామ శివారులో ఢీ కొనడంతో ఇద్దరికీ తీవ్రగాయాలయ్యాయి. వెంటనే రాజును కుటుంబ సభ్యులు సిద్దిపేట ఏరియా దవాఖానకు తరలించగా, వైద్యులు మెరు గైన చికిత్స కోసం ఆర్‌వీఎం దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి, గురువారం మృతిచెందాడు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిరు దొడ్డి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ధర్మ పరిరక్షణలో భాగస్వాములు కావాలి

భక్తులకు సందేశమిస్తున్న కోటిలింగాల పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామి

మిరుదొడ్డి, డిసెంబర్ 12 : గ్రా మాల్లోని ప్రజలు తల్లిదండ్రులను, భగవంతుడిని ఆరాధిస్తే సకల సౌభా గ్యాలు, పుణ్యఫలాలు కలుగుతాయ న్నారు. మండల కేంద్రమైన మిరు దొడ్డి టౌన్‌లోని ఇర్కుల్ల లక్ష్మయ్య గుప్తా స్వగృహంలో ఈ నెల 11 నుంచి 28వ తేదీ వరకు భగవద్గీత పారాయణం కార్యక్రమం నిర్వహిం చనున్నారు. ఈ సందర్భంగా గురు వారం రాంపూర్ కోటి లింగాల పీఠా ధిపతి మాధవానంద సరస్వతీ స్వామి హాజరై శ్రీకృ ష్ణ భగవానుడి విగ్రహానికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ధర్మ పరిరక్షణలో ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూ చించారు. చిన్నారులను ప్రేమించడం, తల్లి దండ్రులను గౌరవించడం దైవంతో సమాన మన్నారు. కార్యక్రమంలో పురోహితుడు రా జు పున్నయ్య శర్మ, భక్తులు పాల్గొన్నారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం

- మాజీ మంత్రి హరీశ్ రావు
- సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సిద్దిపేట : సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న మాజీ మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట, డిసెంబర్ 12 : ఆపదలో ఉన్న నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని సిద్దిపేట పట్టణం లోని 174 మందికి రూ. 40.52 లక్షలు సీఎం సహాయ నిధి చెక్కులను ఆయన అంద జేశారు. విద్యుత్ షాక్ తో మృతి చెందిన గుర్రాలగుంది గ్రామానికి చెందిన బాలగోని భూమయ్య కుటుంబానికి విద్యుత్ శాఖ పరి హారం రూ. ఐదు లక్షలు మంజూరు కాగా, బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే హరీశ్ రావు చెక్కును అందజేశారు. సందర్భంగా మాట్లా డుతూ దవాఖానలో ఆపద సమయంలో వైద్యం చేయించుకున్న వారికి తనవంతు సాయంగా చెక్కులను అందిస్తున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, మున్సిపల్ వైస్ చైర్మన్ కన కరాజు, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.

చిన్నకోడూర్‌లో..

చిన్నకోడూర్, డిసెంబర్ 12 : చిన్నకో డూర్ మండలం పెద్దకోడూరు గ్రామానికి చెందిన పరంధాములు ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందిన విషయం తెలిసిందే. గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బాధిత కుటుంబాన్ని పరామర్శిం చారు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యద ర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కాముని శ్రీని వాస్, మాజీ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఉమేశ్ చంద్ర మాజీ ఎంపీటీసీల ఫోరం మం డలాధ్యక్షుడు శ్రీనివాస్, గ్రామ మాజీ సర్పంచ్ లింగం, మండల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట, డిసెంబర్12 : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఇద్దరు కానిస్టే బుళ్లు పరంధాములు, వెంకటేశ్వర్ల మృతి తన ను తీవ్రంగా కలిచివేసిందని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని 15వ, వార్డు గాడిచర్ల పల్లి లోని పుసాల వెంకటేశ్వర్ల కుటుంబాన్ని పరామర్శించారు. ప్రజా రక్షణలో ఉండే పోలీ సులు ప్రయాణ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

పలు కుటుంబాలకు పరామర్శ

సిద్దిపేట నియోజకవర్గం లోని పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించారు. పట్టణంలోని కొమురెల్లి శివకుమార్ కుటుంబాన్ని పరామర్శించారు. కొత్తూరు శివప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పెద్దకోడూరు గ్రామానికి చెందిన నాయకుడు బాలమల్లు మృతిచెంద గా, కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు చేపూరి శేఖర్‌గౌడ్ తండ్రి ఇటీవల అనారో గ్యంతో మృతి చెందడంతో కుటుంబాన్ని పరా మర్శించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

పెద్దకోడూరులో కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు

ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

దౌల్తాబాద్‌లో వరి నాడు మడులను పరిశీలిస్తున్న దుబ్బా క ఏడీఏ మల్లయ్య

రాయపోల్, డిసెంబర్ 12 : ఎరువులు, విత్తనాలు అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్య లు తప్పవని దుబ్బాక వ్యవసాయ శాఖ ఏడీఏ మల్లయ్య హెచ్చరించారు. గురువా రం దౌల్తాబాద్ మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఎరువులు, విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే ఫర్టిలైజర్ షాపు యాజ మానులపై కఠిన చర్యలు తప్పవన్నారు. ఎక్క డైనా అధిక ధరలకు అమ్మితే ఫర్టిలైజర్ షాపు లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించా రు. దౌల్తాబాద్ ఏవో సాయికిరణ్, ఏఈవో సంతోశ్ కుమార్, బాబురాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కంటి పరీక్షలు

వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 12 : పారి శుధ్య కార్మికులు తప్పనిసరిగా రెండు నెలల కొసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. మున్సిపల్‌లో గురువారం సిద్దిపే టకు చెందిన మమతకంటి దవాఖాన ఆధ్వ ర్యంలో కార్మికులకు కంటి పరీక్షలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన చైర్ పర్సన్ ఆకుల రజితా వెంకన్న మాట్లాడుతూ దుమ్ము, ధూళి ప్రాంతాల్లో పనులు చేసే కార్మి కులు తప్పనిసరిగా తమ ఆరోగ్యాన్ని పరిర క్షించుకునేందుకు వైద్య పరీక్షలు చేయించుకో వాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యు లు మమతారెడ్డి, శ్రీకాంత్, అరుణసాయి, భాస్కర్‌గౌడ్, కౌన్సిలర్లు బొజ్జ హరీశ్, వాల సుప్రజ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, వన మహోత్సవం ఇన్‌చార్జి జాలిగాం శంకర్, జ వాన్లు సారయ్య, ప్రభాకర్‌తోపాటు పారి శుధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే శాఖకు కేటాయించాలి

నిరూపయోగంగా ఉన్న హుస్నాబాద్ పాత మున్సిపల్ భవనం

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 12: పాత మున్సిపల్ భవనాన్ని ప్రజలకు ఉపయోగపడే శాఖకు కేటాయించాలని పట్టణ ప్రజలు కోరు తున్నారు. ఇటీవల మున్సిపల్ కార్యాలయం నూతన భవనంలోకి మారడంతో పాతభవ నాన్ని ఏదైనా ప్రభుత్వకార్యాలయానికి అప్ప గించాలనే విషయంపై జిల్లా ఉన్నతాధికా రులు ఇప్పటి వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ప్రస్తుతం కొన్ని ప్రభుత్వ కార్యా లయాలు అద్దెభవనంలో నిర్వహిస్తుండటంతో ఆ కార్యాలయాలను పాతమున్సిపల్ భవనం లోకి మార్చాలనే డిమాండ్ వ్యక్తం అవుతు న్నది. ముఖ్యంగా తహసీల్ ఐపోసీకి తరలివె ళ్లడంతో హుస్నాబాద్ పట్టణ ప్రజలతోపాటు మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాత మున్సిపల్ భవనాన్ని నిరుపయోగంగా ఉంచకుండా ఏ దైనా కార్యాలయానికి అప్పగించాలని నూత న కార్యాలయ భవన ప్రారంభోత్సవంలో మంత్రికి, కలెక్టర్ మనుచౌదరికి సైతం సూచించారు. అయినప్పటికి ఇప్పటివరకు ఏ శాఖకు మున్సిపల్ భవనాన్ని కేటాయించక పోవడంతో ప్రస్తుతం పాతమున్సిపల్ భవ నం ఖాళీగానే దర్శనమిస్తున్నది. ఉన్నతాధికా రులు త్వరితగతిన నిర్ణయం తీసుకుని ఏదైనా ప్రభుత్వ కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందు కు చొరవచూపాలని స్థా ర్తిస్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పందిల్ల శంకర్‌తో పాటు ప్రజలు కోరుతున్నారు.

హైవే నిర్మాణ పనుల్లో జాప్యం తగదు

హుస్నాబాద్, డిసెంబర్ 12 : హుస్నా బాద్ పట్టణంలో జరుగుతున్న హైవే నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యంతో పట్టణ ప్రజలతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి అన్నారు. గురు వారం ఆయన మాట్లాడారు. దుమ్ము, ధూళి తో ప్రజలు సతమతమవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పట్టణంలో జరుగుతున్న హైవే రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

రామాలయం భూమి కాపాడాలని గ్రామస్తులు ఫిర్యాదు

బెజ్జంకి, డిసెంబర్ 12 : మండలంలోని తోటపల్లి శివారులోని రామాలయం వద్ద ఉన్న భూమిని వేరే వారికి పట్టా ఇచ్చారని, దానిని రద్దు చేయాలని గ్రామస్తులు గురు వారం తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఫిర్యాదు చేశారు. భూమిని వేరే వారికి కేటా యిస్తే గ్రామస్థులకు ఇబ్బందిగా మారుతుం దని తహసీల్దార్‌కు వివరించారు.

బేగంపేట ఎస్సైగా మైహిపాల్‌రెడ్డి బాధ్యతల స్వీకరణ

రాయపోల్, డిసెంబర్ 12 : బేగంపేట నూ తన ఎస్సైగా మహిపాల్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సీపీ అనురాధను మర్యదపూర్వకంగా కలిసి మొ క్కను అందజేశారు. ప్రజలకు అందుబాటు లో ఉండి సమస్యలు పరిష్కరిస్తానన్నారు.

విద్యార్థులకు చేతిరాత పుస్తకాల పంపిణీ

దుబ్బాక,డిసెంబర్ 12 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని రామేశ్వరంపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం గణిత ఉపాధ్యాయుడు కురాకుల శ్రీనివాస్ విద్యార్థులకు చేతిరాత పుస్తకాలను పంపిణీ చేశారు. శిక్షణ నిపుణుడు అజాజ్ అహ్మద్‌తో శిక్షణ కల్పించారు. ఇందులో భాగంగా గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస్ తన సొంత ఖర్చు లతో విద్యార్థులకు చేతిరాత పుస్తకాలను బహూకరించారు. ప్రధానోపాధ్యాయుడు నీ లం శ్రీనివాస్ , ఉపాధ్యాయులు అభినం దించారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 12 : రోడ్డు నిబంధనలు పాటించని వారిపై కేసులను నమోదు చేస్తామని సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీ ణ్‌కుమార్ హెచ్చరించారు. రాంగ్ సైడ్ డ్రైవిం గ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు స్టేషన్ ఆవరణలో గురువారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. నిబంధనలు కచ్చి తంగా పాటించాలని సూచించారు.

రెండు నెలలుగా అందని పాల బిల్లులు

ఆందోళనలో పాడిరైతులు

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్12 : రెండు నెలలుగా పాలబిల్లులు అందకపోవ డంతో పాడిరైతులు ఆందోళనకు గురవుతు న్నారు. మద్దూరులో రైతులకు ప్రతి 15 రో జులకొక్కసారి పాలబిల్లులు అందేవి. అయితే కొన్నాళ్లుగా పాల బిల్లుల అందడంలో జా ప్యం జరుగుతుంది. ముఖ్యంగా రైతులకు రెండు నెలల నుంచి పాల బిల్లులు అందకపో వడంతో పశుపోషణ అనేది భారంగా మారు తున్నది. విజయ పాలకేంద్రంలో పాల బిల్లు లు సక్రమంగా రాకపోవడంతో పాడి రైతులు ప్రైవేటు పాలకేంద్రాల వైపు పరుగులు పెడు తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే తామంతా ప్రైవేటు పాలకేంద్రాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని పలువురు పాడి రైతులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ పాల బిల్లులతో పాటు సక్రమంగా ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని పాడి రైతులు డిమాండ్ చేస్తున్నారు.

రోడ్డు విస్తరణలో గాంధీ విగ్రహం తొలిగింపు

చేర్యాలలో గాంధీ విగ్రహాన్ని తొలిగించే పనులు ప్రారంభిస్తున్న కాంట్రాక్టర్

చేర్యాల, డిసెంబర్ 12 : పట్టణంలోని కడవేర్గు క్రాసింగ్ గాంధీ సెంటర్ వద్ద ఉన్న గాంధీ విగ్రహాన్ని ఇక నుంచి ఆ ప్రదే శంలో తొలిగించనున్నారు. జనగామ, సిద్దిపేట జాతీ య రహదారి విస్తరణ పనుల్లో భాగంగా గాంధీ సెంటర్ వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడ డంతో అక్కడే ఉన్న గాంధీ విగ్ర హాన్ని కాంట్రాక్టర్ తొలిగించే పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. 1988 ఫిబ్రవరిలో ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నాడు పట్టణ యువకులు ఏర్పాటు చేశారు. గాంధీ విగ్రహాన్ని ఏర్పాట్లు చేసి 46 ఏండ్లు చేరుకున్న సమ యంలో రోడ్డు విస్తరణలో భాగంగా దానిని తొలిగిస్తుండడంతో పలువురు ఆందోళనకు గురయ్యారు. మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్డు విస్తరణ అనంతరం అదే ప్రదేశంలో గాంధీ విగ్రహాన్ని ఏ ర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.. కాంట్రాక్టర్ గాంధీ విగ్రహాన్ని తొలిగించ డంతో మున్సిపల్ అధికారులు విగ్రహాన్ని పురపాలక సంఘ కార్యాలయానికి తర లించారు.

నెరవేరనున్న చేర్యాల ప్రజల చిరకాల కోరిక

ఎమ్మెల్యే 'పల్లా' కృషితో రెవెన్యూ డివిజన్ ప్రక్రియ షురూ..

చేర్యాల, డిసెంబర్ 12 : ఎనిమిదేండ్లుగా డిమాండ్ చేస్తున్న చేర్యాల రెవెన్యూ డివిజన్ అంశానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కృషితో త్వరలో మోక్షం లభించనున్నది. ఎమ్మెల్యేగా విజయం సాధించిన వెంటనే జ రిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల, కొమురవెల్లి, మద్దూ రు, ధూళిమిట్ట మండలాలను కలిపి చేర్యా లను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దీం తో పాటు ప్రతి అధికారిక కార్యక్రమాలతో డివిజన్ అంశాన్ని లేవనెత్తడడంతో పాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొం డా సురేఖలకు వినతిపత్రాలు అందజేశారు. కాగా సంబంధిత మంత్రిత్వశాఖ సైతం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఇచ్చిన వినతిప త్రాలను సైతం కలెక్టర్ పంపించిన ప త్రాల్లో ప్రస్తావించింది. గజ్వేల్ డివిజన్ పరిధిలోని కుకునూర్‌పల్లి, కొండపాక మండలాలతో చేర్యాల రెవెన్యూ డివిజన్‌గా ఏర్పా టు చేస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని ఉన్నతాధికా రుల పరిశీలనలో ఉన్నట్లు సమాచారం.

డ్రగ్స్ నివారణలో ప్రజలు భాగస్వాములు కావాలి

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మిరుదొడ్డి, డిసెంబర్ 12 : గ్రామాల్లో చాప కింద నీరులా విస్తరిస్తున్న యాంటీ డ్రగ్స్‌ను నివారించడానికి యువకులు, ప్రజ లు ముందుకు రావాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, రన్ ఫర్ యాంటీ డ్రగ్స్ వ్యవస్థా పక చైర్మన్ తోట కమలాకర్ రెడ్డి అన్నారు. ఈ నెల 13వ తేదీ ధర్మారంలో ప్రారంభించ నున్న రన్ ఫర్ యాంటీ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. సమావేశంలో మాజీ సర్పంచ్ బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారా యణ, బీఆర్ఎస్ నాయకులు లింగం, కనుక రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు జరిమానా

సిద్దిపేట టౌన్,డిసెంబర్ 12 : మద్యం తాగి వాహనాలు నడిపిని మందు బాబులకు సిద్దిపేట న్యాయస్థానం గురువారం జరిమా నా విధించింది. ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ వివరాల ప్రకారం .. సర్కిల్ పరిధిలోని నర్సా పూర్,ఎంపీడీవో, చౌరస్తాలతో పాటుగా రాజీ వ్ రహదారిపైన సిబ్బందితో వాహనాల తని ఖీలను నిర్వహించామన్నారు. ఈ సందర్భం గా మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 17 మంది పట్టుబడ్డారని తెలిపారు. ఈ మేర కు వాహనదారులను సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ముందు హాజరు పరిచామన్నారు. విచారణ జరిపిన న్యాయమూర్తి రూ. 21వేలు జరి మానా విధించారు.

తొగుటలో..

తొగుట, డిసెంబర్ 12 : తాగి వాహనాలు నడిపిన ఆరుగురికి జరిమానా విధించి ముగ్గు రిని ఒక రోజు శిక్ష విధించిన సంఘటన తొగు టలో గురువారం చోటు చేసుకుంది. తొగుట ఎస్సై రవికాంతారావు తెలిపిన వివరాల ప్రకారం.. తొగుట పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు వాహనాలు తనిఖీ చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలను తని ఖీలు చేపట్టగా, 9 మంది తాగి ఉన్నారు. 12న సిద్దిపేట ప్రిన్సిపాల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేజ్ శ్రావణి యాదవ్ విచారణ చేపట్టి ఆరుగురికి రూ. 6,500 జరిమానా విధించి ముగ్గురికి ఒక రోజు జైలు శిక్ష విధిం చారని ఎస్సై తెలిపారు.

వీరన్నపేటలో 'కనువిప్పు'

చేర్యాల, డిసెంబర్ 12 : మండలంలోని వీరన్నపేట గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచేందుకు కనువిప్పు కార్యక్రమాన్ని గురువారం నిర్వ హించారు. ఏఎస్ఐ నవీన్, పోలీస్ కళా బృం దం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలం గాణ సాంస్కృతిక సారధి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, ప్రకాశ్, హరిప్ర సాద్, భిక్షపతి, శైలజ తదితరులు పాల్గొ న్నారు.

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్ 12 : మద్దూరు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గుండె అన్విత జాతీయ స్థా యి ఎస్‌జీ